

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 2 ఏప్రిల్ 2025 6 పేజీలు


### రాష్ట్రంలో పేదవారికి సన్న బియ్యంతో

# కడుపునిండా భోజనం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే,ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య- బాన్సువాడ**

పేదవారికి సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని చౌక ధరల దుకాణాల నుండి పంపిణీకి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని 27 వ నెంబర్ , కొల్లూరులోని 10 వ నెంబర్ చౌక ధరల (రేషన్ షాప్) దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిరుపేద వర్గాల ప్రజలు సన్న బియ్యంతో భోజనం చేయాలనే ప్రభుత్వ సంకల్పంతో ప్రారంభించ˘డం జరిగిందని అన్నారు. జిల్లాలో 2,53,303 మందికి సన్న బియ్యం పంపిణీ తో లబ్ది చేకూరనుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధదారురాలు కోటగిరి నాగమణి మాట్లాడుతూ, పేద˘వారి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర˘మాలు ప్రవేశ పెట్టీ అమలు పరుస్తున్నదని, కడుపునిండా తెల్ల సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టమని, పేద వారి కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు అమలు చేసి మా బతుకులు సల్లంగ సూడాలని కోరారు.



బాన్సువాడ కు చెందిన ముర్ర గల్ల పద్మ మాట్లాడుతూ, నిరుపేద (మిగతా 2లో)

### ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో

# 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### - నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :**

నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పొందేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఫోన్ నెంబర్ ను జత చేసి ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు.



ఇదివరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అన్నారు. అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారని అన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,(మిగతా 2లో)

### ప్రతీ నెల 8248 మెట్రిక్ టన్నుల పైచిలుకు

# సన్న బియ్యం పంపిణీ

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
### - అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిరుపేద కుటుంబాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. జిల్లాలో ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మందికి ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో 3,80,222 కుటుంబాలు ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి పరిధిలోని 12,50,996 మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 7505.856 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయ కార్డులు 20,916 ఉండగా, వాటి పరిధిలోని 57,997 మందికి 732.060 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. అన్నపూర్ణ కార్డులు 1016 ఉండగా, 1039 మందికి 10.160 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతీ నెల పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల 759 ప్రజా పంపిణీ కేంద్రాల (రేషన్ దుకాణాల) ద్వారా కార్డుదారులందరికీ నిర్దేశిత కోటా మేరకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ (మిగతా 2లో)



# ప్రజా పాలనా..! నియంత పాలనా..!

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టాడాన్ని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , పాయల్ శంకర్ HCU పరిశీలనకు వెళుతుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లా డుతు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.



యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. గత ప్రభుత్వం కెసిఆర్ కొకపేట ఆస్తుల తాకట్టు పెడితే రేవంత్ కెసిఆర్ జుట్లే నుండి ఎల్లిండని ఏద్దేవా చేసారు. ఏకంగా హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న సెంట్రల్ యూనివరి ్సటీ భూములు అమ్మకానికి పెట్టడాన్ని చుస్తే ప్రభుత్వంనికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాత్రికి రాత్రే వందల JCB లతో చెట్ల కూల్చివేతలు చేస్తుంటే అక్కడ ఉన్న మూగజీవుల ఆర్తనాథాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకులపై నిర్భందాలు విదిస్తూ హౌస్ అరెస్ట్ లు చేస్తూ విద్యార్థు లపై లాఠీ ఛార్జ్ చేస్తూ ఒక నియంతల రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని ప్రజా అవసరాలకు లైబ్రరిలు, హాస్పిటల్, స్కూల్, పార్కులు కట్టాలన్నా కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే (మిగతా 2లో)

# ప్రతీ నెల 8248 మెట్రిక్ టన్నుల పైచిలుకు సన్న బియ్యం పంపిణీ

**(మొదటి పేజి తరువాయి)**

ప్రారంభం కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి లాంచనంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగరంలోని దుబ్బ, కోటగల్లి, అహ్మద్ పురా కాలనీ లలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి సిపిఐ డిమాండ్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా రాత్రి మూడు గంటల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయం చెందిన 400 ఎకరాలు భూములను అమ్మకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించుకోవాలని నిరసన వ్యక్తం చేసినందుకు మంగళ వారం తెల్లవారుజామున రాత్రి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివ ప్రసాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం అరుణ్ లను అర్ధరాత్రి అక్రమంగా రాత్రిపూట మూడు గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. విశ్వవిద్యాలయం భూములు అమ్మ వద్దని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్న నాయకులను వామ పక్ష నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వ యొక్క మరోసారి గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వము కాలేజీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా యూనివర్సిటీ విశ్వవిద్యాలయ భూములను అమ్మకానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రాణాలైనా అర్పిస్తామని విశ్వవిద్యాలయ భూములను కాపాడుకుంటామని రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని వారన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒక స్పష్టత ఇవ్వకుండా అమ్మకానికి గ్రీన్ సిగ్నల్ గా అంతర్గతంగా ఇచ్చినట్టు వామపక్ష విద్యార్థి సంఘ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భయానికి గురిచేసిన భయపడేది లేదని ఏఐఎస్ఎఫ్ ఇతర విద్యార్థి సంఘాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా ప్రజా సంఘాలు ముందుండి విద్యాసంఘాలకు అండగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఉద్యమానికి కామారెడ్డి గడ్డ ముందుంటుందని ప్రముఖ న్యాయవాది సిపిఐ సీనియర్ నాయకులు వి ఎల్ నరసింహారెడ్డి సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిటీ జిల్లా సాయి కార్యదర్శి పి బాలరాజు ఏ ఐ కె ఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు దేవయ్య కార్యదర్శి ఈశ్వర్ మల్లేష్ మహిళ సంఘ నాయకురాలు నాగమణి అనిత ఉషవ్వ రేణుక శ్యామల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుబాస్ రాములు ఎం మల్లేష్ ఈ అరెస్టులను ప్రజాసంఘాలు ఏఐటీయూసీ కార్మిక సంఘాలు విద్యార్థులు అరెస్ట్ చేయడం సరైంది కాదని వారన్నారు.

## సన్మానం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్స అనంత రావు కూతురు వసుంధరకు ఇండియన్ బ్యాంక్ లో ఉద్యోగం రావడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ వారి ఇంటికి వెళ్లి ఆమెను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 న సామూహిక హనుమాన్ పడిపూజ మహోత్సవం.

**సూర్య నిజాంసాగర్ -**

మండలంలోని బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రంలో ఈనెల 5న శనివారం సామూహిక హనుమాన్ పడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అంజనాద్రి క్షేత్ర వ్యవస్థాపకులు కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం రోజు సాయంత్రం 6 గంటల నుండి శ్రీ అంజనాద్రి క్షేత్రం నందు హనుమాన్ దీక్షా స్వాముల మహా మండల పడిపూజ శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాజేశ్వర్ శర్మ మల్లూరు పీఠం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, హనుమాన్ దీక్ష స్వాములచే భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ దీక్ష స్వాములు, రామ బంటులు అధిక సంఖ్యలోతరలివచ్చి ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రెండవ రోజు వైభవంగా "ఆదివాస హెూమం"

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ సమేత ద్వాజస్తంభ ప్రతిష్టాపన మహెూత్స వాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం వైభవంగా ప్రారంభవ ంయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా పురోహితులు కృష్ణ బాబు శర్మ,సంతోష్ కుమార్ శర్మ అధ్యర్యంలో గణపతి పూజ,స్వస్తిపుణ్య వాచనం,సర్వతోభద్ర మండప ఆరాధన,ఆదివాస హెూమం,పంచసూక్త హవనం,జలధి వాసం,పంచామృత అభిషేకాలు, భూత్విక్ వర్ణం,సాయంకాలం ప్రదోష పూజ, మహాహారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద వితరణ,అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గోపు రంజిత్ కుమార్, గంగయ్యా, కిరణ్,శేఖర్, ఒడ్డేన్న,శంకర్,హన్మండ్లు, శ్రీనివాస్,సాయిలు, మహేష్,రాజు,ప్రసాద్, గంగాధర్, పోశెట్టి,మనోజ్,క్రాంతి యూత్,డార్లింగ్ యూత్,యంగ్ స్టార్ యూత్,ప్రజలు,మహిళలు, యువకులు,తదితరులు,పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభం

**సూర్య మోర్తాడ్**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు మంగళవారం ప్రారంభించారు. మోర్తాడ్ మండలం దొన్ పాల్ గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గతంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ ఎప్పుడు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం వల్ల పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం కూడా చరిత్రలో నిలిచి పోతుందన్నారు. శ్రీ మంతులే కాదు పేద ప్రజలు కూడా సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో, ప్రతి పేదవాని కడుపు నింపాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డు పై సన్న బియ్యం పథకాన్ని అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పర్సా దేవన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ

**సూర్య,లింగంపేట్**



రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది నుండి పేద ప్రజలకు అందించేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోలు చొప్పున సన్నబియాన్ని రేషన్ డీలర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు అట్టం శ్రీను మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడి ఇంటికి సన్న బియ్యం పథకాన్ని అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల్ సింగ్,గోపాల్, మాజీ సర్పంచ్లు శంకరప్ప,కిషన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేఘ్యు నాయక్,రాములు, తోపాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజా పాలనా...! నియంత పాలనా....!

**(మొదటి పేజి తరువాయి)**

విలువైన హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న భూములపై కన్నేసి గుంట నక్క మాదిరి వ్యవహారిస్తున్నారు. గుంట నక్కల వ్యవహారిస్తున్న రేవంత్ ఈ రోజు సెంట్రల్ యూనివర్సిటీ భూములు రేపు తెలంగాణను తాకట్టు పెట్టి ఇటలీకి పారిపోతారేమో అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సెంటు అమ్మిన ఊరుకునేది లేదని ప్రజా ఉద్యమంగా మార్చి సెక్రటేరియట్ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సందర్శిస్తాం అంటే ఎమ్మెల్యేల పై నిర్బంధాలు విదిస్తూ అరెస్ట్ చేయడం చుస్తే ఇది ప్రజాస్వామ్యమా, నియంత పాలనా%%! అర్ధం కావట్లేదు అన్నారు.

## ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

**(మొదటి పేజి తరువాయి)**

నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

## రాష్ట్రంలో పేదవారికి సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం మా పేద వారి అదృష్టమని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరచి పేదవారి కష్టాలు తీర్చాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీధర్ గౌడ్,నాయకులు చిన్న కిష్టాగౌడ్, జనార్దన్ గౌడ్, లింగాగౌడ్, నాగేష్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణలొ ప్రజాప్రభుత్వం ఎటువంటి అవినీతి లేకుండా ప్రజల కొరకు పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేస్తున్న పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, కోరాడి రాజు, అనంతరావ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోష్,కోరాడి లింబాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దు

**సూర్య రెంజల్**



రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి, మోసపోవద్దని తహసిల్దార్ కూడా శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సూచించారు. మండలంలోని దండిగుట్ట,కూనేపల్లి, రెంజల్, నీలా గ్రామాలలో మండల మహిళా సమైక సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులకు మద్దతు ధరను కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో గ్రామాలలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మద్దతు ధరను ఏ గ్రేట్ రకానికి 2320 రూపాయలు సన్న రకానికి 2300 రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, తేమశాతం కలిగి ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిన వడ్లకు బోనస్ ను కూడా ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఫీ అహ్మద్, ఐకెపి ఎపిఎం చిన్నయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లసింగారి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మాధవి, కోశాధికారి స్వరూప, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు,డైరెక్టర్ కుర్మ శీను, కాంగ్రెస్ నాయకులు సాయిబాబాగౌడ్,సాయ రెడ్డి, జావిద్దోద్దీన్, ధనుంజయ్, రఘు, ఇందిరా రెడ్డి, సాయిలు, లక్ష్మణ్, సాయగౌడ్, శ్రీనివాస్ గౌడ్, అనిల్, ఐకెపి సీసీలు భాస్కర్, శ్యామల, శివకుమార్, రాజయ్య, కృష్ణ, సిఏలు, మహిళా సంఘాల సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# ఆంజనేయు స్వామి దీక్ష స్వాముల మహామండలపూజమహొత్సవం

### -పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దంపతులు

**సూర్య - బాన్సువాడ.**

బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ ప్రాంగణంలో శ్రీ హనుమాన్ దీక్ష స్వాముల 16వ మహా మండల పూజ, 108 అష్ట శత కుండాత్మక 158వ హనుమాన్ మహా యజ్ఞ మహొత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ ప్రత్యేక పర్యవేక్షణలో మహొత్సవం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ధర్మకర్త పోచారం శంబురెడ్డి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు సుదర్శన యజ్ఞంలో పాలు పంచుకున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన హనుమాన్



మహా యజ్ఞం మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్చకులమంత్రోచరణాల నడుమ వైభవంగా కొనసాగింది. హనుమాన్ మహా యజ్ఞం పూర్తయిన అనంతరం యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు అవబృత స్నానం చేయించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం గావించారు . పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం శంభు రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ మహొత్సవంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర సీనియర్ ప్రచార కార్యదర్శి నసురుల్లాబాద్ సాయ గౌడ్ గురుస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంబిలిపూర్ రాజు గురుస్వామి, పాలకుర్తి దత్తు గురుస్వామి,బాన్సువాడ మండల కన్వీనర్ గాంధ్ల తేలి ఉమా మహేష్ కుమార్ గురు స్వామి, మండల కమిటీ ప్రతినిధులు గోకన్ శంకర్ గౌడ్ గురు స్వామి ,తులసి రామ్ మారుతి గురు స్వామి,కల్లేటి వెంకటరమణ స్వామి,గోలి లక్ష్మణ్ గురు స్వామి, కల్వల గోపికృష్ణ గౌడ్ గురు స్వామి, పాత్రే భాస్కరరావు గురుస్వామి, ఎల్లగొని సాయిబాబాగౌడ్ గురుస్వామి, కాళ్ల గడ్డ నరేష్ గురు స్వామి, దూడికి కర్ రాజు గురుస్వామి, కల్లేటి వెంకటరమణ స్వామి, ఎయిర్టెల్ శేఖర్ స్వామి, తోపాటు హనుమాన్ మాల ధరించిన ఎనిమిది వందల మంది స్వాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం రోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ



మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధి ంచారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో
# మాజీ జెడ్పిటిసి ప్రత్యేక పూజలు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర జడ్పీటీసీల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి. స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది సందర్భంగా మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతర ఉత్సవాలలో భాగంగా నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల ప్రజలు పాడిపంటలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు వంశీకృష్ణ గౌడ్, మంగలి యాదగిరి, బాబురావు, రాజు ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, తదితరులున్నారు.

## కొమలంచలో రసవత్తరంగా కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో మంగళ వారం కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ కుస్తీ పోటీల్లో పాల్గొ నడానికి జిల్లా నుండే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ల నుండి కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు మల్ల యోధులు తరలివచ్చారు. కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు మల్ల యోధులు ఎక్కువ మంది తరలిరావడంతో కుస్తీ పోటీలు రసవత్త రంగా కొనసాగాయి.ఈ పోటీల్లో ముగింపు సమయంలో చివరి కుస్తీ లో గెలుపొందిన వారికి 2100 రూపాయల బహుమతిని అందజేశారు. ఈ కుస్తీ పోటీల కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, మాజీ సర్పంచ్ పోతా గౌడ్, మాజీ సర్పంచ్ సాదుల సత్యనారాయణ,, సిద్ధార్థ, దుర్గా గౌడ్, కుమ్మరి జైపాల్, మోకిత్ అలీ, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధ్యక్షులుగా శ్రీపాది శ్రీధర్, ఉపాధ్యక్షులుగా అంబిడి శ్రీనివాస్, కోశాధికారిగా అమృతాలు నరసింహ చారి, సహ కోశాధికారిగా వేల్పుల అన్వేష్ కార్యదర్శులుగా గజ్జాల శ్యామ్, పూజారి అంబిడి రమేష్, లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## పడగల్ లో సన్న బియ్యం పంపిణీ

**సూర్య వేల్పూర్**



రాష్ట్ర ప్రభుత్వం పేదల కొరకు కొత్తగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పడగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ సెక్రెటరీ మీసాల సురేష్ కుమార్ పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు తలారి జాన్, మాజీ సర్పంచ్ మీసాల రాజేశ్వర్, రేషన్ డీలర్ శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు దయషీల్ దశరథ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సంతోషి మాత ఆలయ ప్ర ప్రతిష్టాపన కు జిల్లా జడ్జికి ఆహ్వానం

**సూర్య ఇందూర్ :**



నిజామాబాద్ నగరంలోని హమాల్వాడి లో నూతనంగా న నిర్మిస్తున్న శ్రీ సంతోషి మాత సాయిబాబా ఆలయం ఏప్రిల్ 2వ తేదీ బుధవారం జరిగే పునః ప్రతిష్టాపన మహొత్సవానికి జిల్లా జడ్జి సునీత కుంచాల ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తొ కలిసి శ్రీ సంతోషిమాత సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు పార్శి కాశీనాథ్ గుప్తా జిల్లా జడ్జి కార్యాలయంలోనేడు ఆహ్వానించడం జరిగింది కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పటేవార్ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు
## వెల్లుట్ల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

### - వెల్లుట్ల సంతోష్ కుమార్

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వెల్లుట్ల కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ అని అందులో భాగంగా తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇవ్వటం దేశంలో నే మొట్ట మొదటి రాష్ట్రం అని అన్నారు.ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు వెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గంట సాయిలు, ఓబీసీ మండల అధ్యక్షుడు కమ్మరి భాస్కర్,కన్నెబొయిన అంజయ్య, యమా సాయిలు, వెంకట్,, రేషన్ డీలర్ సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు..

## బీజేవైఎం నాయకులను అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో చలో యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మడానికి వ్యతిరేకిస్తూ చలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అడ్డుకోవడానికి భారీగా బీజేవైఎం నాయకులు కార్యకర్తలతో చలో హెచ్సీయూ అంటూ వెళ్లడానికి ప్రయత్నించిన బీజేవైఎం నాయకులు ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి నట్లు పోలీసులు తెలిపారు అరెస్ట్ అయిన




బీజేవైఎం నాయకులు కుచుల కంటి శంకర్ బీజేవైఎం ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు పంతుల మహేందర్ బీజేవైఎం ఎల్లారెడ్డి మండల అధ్యక్షు

లు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయించి నట్లు తెలిపారు యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలకైనా వెనుకాడేది లేదని ఈ సందర్భంగా అన్నారుదానిలో భాగంగా బీజేవైఎం నాయకులు చేస్తున్న పోరాటానికి గుంపు మేస్త్రి బయపడి బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చేయించడం జరిగింది యూనివర్సిటీ భూములను కాపాడు కోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైన చేయడనికి సిద్ధమే. అన్నారు

## పండుగ వాతావరణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. మండల కేంద్రంలోని స్థానిక కారణాల శ్రీనివాస్ రేషన్ షాపులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా





ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికీ సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి తాటిపాముల విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

**బస్వాపూర్ లో.............**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధిరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలందరికీ సన్న బియ్యాన్ని అందజేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు పార్టీ నాయకులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు

### ఆన్లైన్ షాపింగ్ లో మోసపోయిన మహిళ

## కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని రుద్రరాత్రం గ్రామానికి చెందిన షేర్ల భావన గత నెల 26 న ఇంస్టాగ్రామ్ లో ఒక డ్రెస్ చూసి దాన్ని ఆన్లైన్లో ఆర్డర్ చేసినది గత నెల 30 న డ్రెస్ విషయమై ఒక గుర్తు తెలియని వ్యక్తి భావనకు ఫోన్ చేసి మీ డ్రెస్ ను మేము పంపిస్తున్నాము కానీ డ్రెస్ పై ట్యాక్స్ ఉంది అంటూ డబ్బులు చెల్లిస్తే తిరిగి మీ డబ్బులు మీకు వస్తాయి అని చెప్పడంతో ఆమె నమ్మి మొదటగా 3000 పంపగా తర్వాత అట్టి గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్తూ 40,118 రూపాయలు కాజేసాడు. అయిన కూడా అట్టి వ్యక్తి మరిన్ని డబ్బులు పంపు అంటూ వేధించడంతో మోసపోయాను అని గ్రహించి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు ఫిర్యాదురాలు వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయడంతో 16000 రూపాయలు హోల్డ్ లో పడినాయిఅని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల విషయంలో. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మి ఓటిపి లు చెప్పి మోసపోవద్దు.అని అన్నారు సైబర్ దొంగల విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు

## హరిజనవాడలో సన్న బియ్యం పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక పాత హరిజనవాడలో ఉన్న రేషన్ షాపులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్య క్షుడు కోటాను స్వామి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి కాలనీ వాసుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, తాటికొండ అశోక్, రామగళ్ల నాగరాజు, గౌస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

### -కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్

**సూర్య రెంజల్**




రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని సొసైటీ చైర్మన్ శేషు గారి భూమా రెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వం మద్దతు ధరను అందించాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు దళారులకు అమ్ముకోకుండా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యాన్ని విక్రయించుకోవాల న్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, సన్న రకానికి 2300 రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, కాశం సాయిలు, వరలక్ష్మి, సాయిలు,రాజు, గంగాధర్, మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, కార్యదర్శి జీవన్ రెడ్డి, రైతులు బాబన్న, గోపాల్ రెడ్డి, నాగరాజు, గంగారెడ్డి, సాయిలు, లక్ష్మణ్, పోశెట్టి, గబ్బర్, రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ షురూ

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే జనార్ధన్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఆషామాషి కాదని, నలభై రూపాయల కిలో బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పండిరచిన రైతులకు బోనస్ ఇస్తూ ఉచితంగా పంపిణీ చేస్తున్న మన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల ఏ నిర్ణయమైనా తీసుకోవడానికి ముందుందని ఆయన అన్నారు.

## నేడు మత్తడి పోచమ్మ ఆలయం వద్ద కుస్తీ పోటీలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండల కేంద్ర సమీపంలోని పెద్ద వాగు దగ్గర గల మత్తడి పోచమ్మ ఆలయం వద్ద నేడు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మత్తడి పోచమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాన్నారు. తెల్లవారు జామున రథోత్సవ,మధ్యాహ్నం కుస్తీ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే దూర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన వేలాదిమంద భక్తులు జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారన్నారు. మల్లయోధులు పాల్గొని కుస్తీ పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందుబాటులో ఉన్నారన్నామని పేర్కొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండలంలోని పోల్కం పేట్ గ్రామంలోని బాల్య మిత్రుడు కుటుంబానికి చిన్ననాటి మిత్రులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన కార్పోతు నవీన్ కుమార్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు.నిరుపేద కుటుంబం కావడంతో ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని పదో తరగతి చదువుకున్నటువంటి స్నేహితులు ముందుకు వచ్చి మంగళవారం చిన్ననాటి మిత్రుడు చనిపోవడంతో ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.పదివేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకి అందజేశారు. అండగా ఉంటామని అధైర్య పడవద్దని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దివిటి రమేష్,బందం సంతు,మోహన్ గౌడ్, కాస నరేష్,చింతకుంట రాజు, మల్లికార్జున్, సుధాకరరెడ్డి,నాయకోటి చిన్నారావు,సిద్ధు,గడ్డి లక్ష్మి,నవనీత, కవిత,ప్రత్యుష,రజిని,రజిత,లక్ష్మి, ప్రశాంతి,జ్యోతి,శైలజ చిన్ననాటి మిత్రులు ఉన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన నాయకులు

**సూర్య,రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల,ఆరేపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పథకాన్ని గ్రామ నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు అంకం కృష్ణారావు మాట్లాడుతూ... ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరికీ సన్న బియ్యం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని . అందులో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో రేషన్ షాపులు ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలకి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించడం జరుగుతుందని పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులై ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ శివకుమార్, గ్రామ అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, ఎస్సీ సెల్ సురేష్ కుమార్, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి కిషన్ గౌడ్ లక్ష్మీపతి గంగారాం ఆరేపల్లి మాజీ సర్పంచ్ యాదగిరి, ఇతర నాయకులు పాల్గొన్నారు

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

**సూర్య మాక్లూర్**



పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చిక్లీ,కొత్తపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి,సీఎం రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో షబ్బీర్, బోజన్న, రమేష్, కాశీరాం ,మాజీ సర్పంచ్ రత్నకుమారి విశ్వేశ్వరరావు,భరత్,విఠల్,డీలర్ శ్రీనివాస్,నరేష్,పోశెట్టి,దామోదర్,బాబీ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మండల పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**

పేద ప్రజలందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని లింగారెడ్డిపేట్ రేషన్ షాప్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా హుజూర్ నగర్ లోని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి



ప్రారంభించారని. ఇప్పటివరకు రేషన్ షాపులలో పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు తినకుండా అమ్ముకుంటుండడం తో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు,సన్న బియ్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుండడంతో సన్నధాన్యం రైతులు పండించేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి సామిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, విద్యాసాగర్,, శేకావత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

# బి ఎల్ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కళాశాలకు సంబంధించిన భూములుఅన్యక్రాంతమవుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బహుజన లెఫ్ట్ స్టూడెంట్ ఫెడరేషన్ (BLSF) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల సాయి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో" మా భూములు మాకే సొంతమని నినదిస్తు" తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీ భూములు అన్యక్రంతంవుతుంటే కబ్జాదారులు దర్జాగా భూములను స్వాహా చేస్తుంటే, వాటికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులతో వారిపై లాఠీలతో దాడి చేస్తూ, అక్రమ అరెస్ట్ లు చేసి, భయపెట్టిస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు పరిరక్షించాలని చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన ఉద్యమాలకు పిలిపిస్తామని ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అరెస్టు చేసిన విద్యార్థినీ, విద్యార్థులను విడుదల చేయాలని, వారిపై అక్రమంగా కేసులు బనాయించిన కేసులను వెనక్కి తీసుకోవాలని పేర్కొంటున్నాం" 48 గంట"ల్లో ప్రభుత్వం దిగి రాకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) భూముల పరిరక్షణ కోసమై గ్రామం, మండలం, జిల్లా అనే తేడా లేకుండా తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలకు పిలుపునిస్తామని తెలియజేశారు.

## జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి ఏసీబీ అధికారులు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి ఏసీబీ అధికారులు వెళ్లిన ఘటన చర్చకు దారి తీసింది. ప్రత్యేకించి గత డీఈవో హయంలో జరిగిన అవకతవకలు, విదేశాలకు వెళ్లిన టీచర్ల చిట్టా పై ఏసీబీ అరాతీసింది. నాలుగు రోజుల క్రితం




ఏసీబీ అధికారులు జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి వెళ్లారు. ప్రత్యేకించి 2023-24 విద్యా సంవత్సరంలో విదేశాలకు వెళ్లిన ఉపాధ్యాయుల జాబితా అడిగినట్లు సమాచారం, ఎంత మంది ఉపాధ్యాయులు వెళ్లారు, తిరిగి వచ్చిన వారెందరు అనే విషయాలపై సమాచారం అడిగినట్లు తెలుస్తుంది. అయితే దీని పై విద్యాశాఖ అధికారి అశోక్ ను వివరణ కోరగా తమకు ఏమి తెలియదని తన వద్దకు ఎవ్వరు రాలేదని తెలిపారు. ఈ విషయం పై కార్యాలయంలో వాకాబు చేయగా ఏ సీ బీ అధికారులు వచ్చి వారికి కావలసిన సమాచారాన్ని అడిగారని తెలిసింది. గతంలో డిఈవో దుర్గా ప్రసాద్ హయంలో అనేక అవినీతి ఆరోపణలు బయటకు వచ్చాయి. కానీ ఉన్నతాధికారులుమాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరకు పలుఉపాధ్యాయ సంఘాలు అయనపై ఏసీబీ డీజీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపత్యంలోనే ఏసీబీ అధికారులు అప్పటి వివరాలు సేకరిస్తున్నారా.... అనేది మాత్రం స్పష్టత లేదు.

## నిజామాబాద్ నగరంలో షార్ట్ సర్క్యూట్ తో షాప్ దగ్ధం

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలో షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధమైన ఘటన నగరం సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల




ప్రకారం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరుకాపు సంఘం సమీపంలో గల సప్తగిరి అసోసియేట్స్ షాప్ విద్యుత్ ఘాతం కారణంగా వస్తువులన్ని కాలి పోయాయి. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అర్పివేశారు. రూ. లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు షాప్ యాజమాని పెర్కన్నారు.

## సన్న బియ్యం చరిత్రలో నిలిచిపోయే పథకం

**-మండల అధ్యక్షుడు నారగౌడ్**

**సూర్య,లింగంపేట్**

పేద ప్రజలకు అందించే సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ అన్నారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుల చిత్ర పటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పథకాన్ని చేపట్టారని అన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తామని అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. పేదవారి కడుపు నింపాలని ఆలోచనలతో ఈ పథకం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,టీపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్,లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు నగేష్, కాంగ్రెస్ నాయకుడు వంజరి ఎల్లమ్మ ఎల్లమయ్య,మాజీ ఉపసర్పంచ్ కౌడ రవి,దూరిశెట్టి అశోక్,డైరెక్టర్ గోపాల్,పూల్ సింగ్,మాజీ సర్పంచ్ అఫ్రోజ్,కిరణ్,సాయిలు, జాక్సన్ రవి,ఇబ్రహీం,అట్టెం శ్రీనివాస్,పీర్ సింగ్,రియాజ్,నవీద్,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏర్గట్ల మండల కేంద్రంలో

## NRIEGSగ్రాంట్ క్రింద 25 లక్షల సిసి రోడ్ల పనులు ప్రారంభం

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో NRIEGS గ్రాంట్ కింద వచ్చిన 25 లక్షల రూపాయలతో మంగళవారం సీసీ రోడ్లను ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి పూజా



కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్ మాట్లాడుతూNRIEGS గ్రాంట్ కింద నిధులు మంజూరైన వాటిని ఎక్కడైతే సిసి రోడ్లు అవసరం ఉంటుందో అక్కడ సిసి రోడ్డు వేయడం జరుగుతుందని గత ఏడాది 20 లక్షల సిసి రోడ్ల పనులు వస్తే పూర్తి చేసుకోవడం జరిగిందని ఇవి కూడా త్వరలో పూర్తిచేసుకుని ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా వచ్చిన ఎనిమిది లక్షల సిసి రోడ్లను ఎస్సీ కాలనీలో ఎక్కడైతే సిసి రోడ్లు లేవో అక్కడ సిసి రోడ్ వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే కులసంఘాలపనులు కూడా జరుగుతున్నాయని ఇంకా అవసరమైన వాటికి కూడా మన బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారని వారికి ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శివన్నోళ్ల శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం జీవన్,ఇందూరు పెద్ద సాయన్న,బద్దం లింగారెడ్డి,రోక్కడ చిన్న సాయన్న, పన్నాల నర్స రెడ్డి, దండబోయిన సాయన్న, మేడారం ముత్యంరెడ్డి, దండబోయిన సంతోష్,మాదాస్తు గంగారం,పాకాల ప్రసాద్ గౌడ్, దండే బోయిన సాయికుమార్, అన్నేల మురళి గౌడ్ , ముని మాణిక్యం అజయ్,గఫూర్, సలీం,ఇబ్రహీంపట్నం చిన్న భూమన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దళారులకు అమ్మి బోనస్ కొలిపోవద్దు

## కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో

**- చైర్మన్ మగ్గరి హన్మండ్లు**

**సూర్య- నవీపేట్:**

ధాన్యాన్ని దళారులకు అమ్మి బోనస్ కొలిపోవద్దు కొనుగోల కేంద్రల ప్రారంభోత్సవంలో పిఎసిఎస్ అధ్యక్షులు మగ్గారి హన్మండ్లు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల పరిధిలో గల నిజాంపూర్, బినోల గ్రామాలలో మంగళవారం



పాలకవర్గ సభ్యులతో కలిసి అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాలకవర్గ పదవీకాలన్ని మరో ఆరు నెలలపాటు పొడిగించి రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రభుత్వానికి ముందుగా ధన్యవాదాలు తెలుపుకున్నారు. ధాన్యం పండించిన రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలలోనే మీ ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ ను పొందాలని రైతులను కోరారు. దళారి వ్యవస్థను రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని పిఏసిఎస్, మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖాజా ఆశమెద్దీన్, విజయ్, ప్రదీప్ రావు, గంగాధర్, బాలచందర్, పోశెట్టి, రమేష్, మహేందర్, పోతన్న, దేవేందర్, శ్రీనివాస్, మురళి కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రంలో

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి నేటి నుండి మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో



ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు ఫారాలతో పాటు ఉచితంగా ఆన్ లైన్ చేయడం జరుగుతుందని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకునేవారు ప్రజా పాలన కేంద్రంలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

